నవభూమి
జిల్లా అనుబంధం
19 డిసెంబర్,2024 గురువారం | పేజీలు:9
www.epaper.navabhoomi.in

### రైతులంతా ఏకపక్షంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం

# పక్షాన నిలిచారు

- జిల్లా వ్యాప్తంగా అన్ని సాగునీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం
- అన్నదాతలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు,డిసెంబర్ 18,(నవభూమి)::** నెల్లూరు జిల్లాలో సాగునీటి సలహా సంఘాల ఎన్నికలను పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో కలిసి సాగునీటి సంఘాల ఎన్నికల విజయవంతంపై ఆత్మకూరు నియోజకవర్గ సాగునీటి సంఘాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో అందరి సహకారంతో సాగునీటి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించామని,జిల్లా వ్యాప్తంగా అన్ని సాగునీటి సంఘాలు ఏకగ్రీవమైనట్లు చెప్పారు.రైతులంతా ఏకపక్షంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పక్షాన నిలిచారని,తమ ప్రభుత్వం పట్ల అపూర్వ విశ్వాసం,ప్రగాఢ నమ్మకం చూపిన రైతన్నలకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికైన సభ్యులందరూ ఐకమత్యంగా వ్యవసాయపనులకు సాగునీటిని వినియోగించుకోవాలి పిలుపునిచ్చారు.జిల్లాలో 3649 సాగునీటి సంఘాలకు నోటీఫికేషన్ ఇవ్వగా 3553 సంఘాలకు ఎన్నికలు పూర్తయ్యాయన్న మంత్రి,మిగిలిన ఖాళీలను కూడా ఆసక్తి గల రైతులతో కలెక్టర్ ఆధ్వర్యంలో నామినేటెడ్ చేస్తామని చెప్పారు.అలాగే సోమశిల,పెన్నాడెల్టా, కనుపూరు కాలువ,గండిపాలెం,రాళ్లపాడు, వి.ఆర్.కోట ప్రాజెక్టు కమిటీలకు ఈనెల 21న అధ్యక్షులు,ఉపాధ్యక్షులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు.ఆత్మకూరు నియోజకవర్గంలో 74 నీటి సంఘాలకు 74 మంది అధ్యక్షులు,74 మంది ఉపాధ్యక్షులు ఎన్నికైనట్లు చెప్పారు.మిగిలిన ఖాళీలను కూడా కలెక్టర్ ఆధ్వర్యంలో నామినేటెడ్ చేస్తామన్నారు.సాగునీటి సంఘాల ఎన్నికలపై ప్రతిపక్షం ఆరోపణలు అర్ధరహితమన్నారు.గత ప్రభుత్వ హయాంలో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించే ధైర్యం కూడా చేయలేదని మండిపడ్డారు.రైతుల పట్ల గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.సాగునీటి ప్రాజెక్ట్‌లను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు.సోమశిల ప్రాజెక్ట్ దెబ్బతినడానికి కారణం గత ప్రభుత్వమేనన్నారు. కనీసం మరమ్మతు పనులకు కూడా నిధులు విడుదల చేయలేదన్నారు.అన్నమయ్య ప్రాజెక్ట్ గేట్ల గ్రీసు కోసం రూ. 7 కోట్లు అడిగితే పైసా ఇవ్వలేదన్నారు.ఫలితంగా అన్నమయ్య ప్రాజెక్ట్ తెగిపోయిందన్నారు.సోమశిల హైలెవల్ కెనాల్స్ పట్టించుకోలేదన్నారు.తమ ప్రభుత్వ హయాంలో సోమశిల,హైలెవల్ పనులు మొదలయ్యాయని చెప్పారు.సోమశిలలో వరదల్లో కొట్టుకుపోయిన సోమేశ్వరాలయాన్ని కూడా సుమారు 9 కోట్లతో పున:నిర్మిస్తున్నామని చెప్పారు. ఇటీవలే శృంగేరి పీఠాధిపతి వారు సోమేశ్వరాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం పూర్తిగా ప్రాజెక్టులను గాలికొదిలేసిందని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి చెప్పారు. పెండిరగ్ పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. నదుల అనుంధానం చేసి రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యాచరణతో ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు.అనంతరం ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన సాగునీటి సంఘాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులతో మంత్రి పలు అంశాలను చర్చించారు.నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదును 89వేలు పూర్తిచేశారని, మరింత వేగంగా సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని సూచించారు.సాగునీటి సంఘాల సభ్యులతో కలిసి అన్ని సాగునీటి ప్రాజెక్టులను పరిశీలిస్తానని,పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు దేశ్‌నాయక్, ఎంవి రమణారెడ్డి,బివి రమణారెడ్డి,నాగరాజు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



### దళితులపై వివక్ష చూపిస్తే

# సహించం

- టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపలపై దళిత నేతలు మండిపాటు




**బాపట్ల – నవభూమి:** బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు అధికారం అడ్డంపెట్టుకుని దళిత సమాజిక వర్గానికి చెందిన వ్యక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వివక్ష చూపిస్తే సహించమని ప్రతిఘటిస్తామని పలవురు దళిత నేతలు మండిపడ్డారు. బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో బుధవారం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షుడు గూదే రాజారావు మాట్లాడుతూ గొలపల శ్రీనివాసరావు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా పట్టణంలో కట్టడాలు చేశారన్నారు. తన మాట వినకుంటే అధికారాన్ని అడ్డంపెట్టుకుని భయపెడుతూ కేసులు పెడుతున్నారన్నారు. దళిత మహిళలకు చెందిన రేషన్ షాపుపై అధికారులకు ఫోన్ చేసి తనిఖీలు పంపించటం తగదని హితవు పలికారు. బాపట్లలో ఎక్కడ రేషన్ షాపులలో అవినీతి జరగడం లేదా ఒక దళిత మహిళలు మీకు కనపడిరదా అని ప్రశ్నించారు. అనుమతులు లేకుండా నడుపుతున్న అక్రమ కట్టడంపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని లేకుంటే బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడి చేస్తామని హెచ్చరించారు.బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు పట్టణంలో దళితుల రేషన్ షాపులు పైన తన సామాజిక వర్గం వారిని అడ్డం పెట్టుకుని బాపట్ల జిల్లా అధికారులునూ బెదిరిస్తూ ఆ షాపును సీజ్ చేయాలని ఆదేశాలు ఇవ్వటం నిజం కాదా అని జైభీమ్‌రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య ప్రశ్నించారు. తన కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ దగ్గర నీ సామాజిక వర్గం వారిని పెట్టి ప్రతి విషయం ప్రతిపక్ష నాయకులకు చేరవేస్తుంది నువ్వు కాదా అని విమర్శించారు. అనుమతులు లేకుండా నిర్మించిన భవనంపై అధికారం యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల పట్టణంలో మా దళితుల జోలికొస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గం దళిత సంఘాలన్నీ ఏకమై ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు కొచ్చెర వినయ్‌రాజు తదితరులున్నారు.బాపట్ల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు అరాచకాలు అన్యాయాలు అక్రమాలు వెలికి తీస్తామని నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తురిమెళ్ళ అమ్మేశ్వరరావు తెలిపారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీ నేతలతో చట్టాపట్టాలేసుకుని తిరుగుతూ అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దళిత మహిళను టార్గెట్ చేసి కక్షపూరితంగా రేషన్ షాప్ తొలగించాలని కుట్ర పన్నిన గొల్లపల్లి శ్రీనివాసరావు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికారం అడ్డంపెట్టుకుని పోలీసులకు పిర్యాదులు చేస్తున్నారని నీ అవినీతి అక్రమాలపై పోలీసులకు పిర్యాదులు చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో చేస్తున్న అన్యాయాలు అక్రమాలు రాబోవు రోజుల్లో బయటకు తీస్తామని హెచ్చరించారు.



## అయ్యప్పరాజు గూడెంలో అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు







**దెందులూరు డిసెంబర్ 18 నవభూమి** అయ్యప్ప మాలదారులు 45 రోజులు పాటు ఎంతో కఠోర దీక్షను చేపట్టి పూర్తి దీక్ష చేసి సంక్రాంతి పండుగకు జ్యోతి చూసేందుకు మాల వేసుకున్న అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు బుధవారం అయ్యప్ప స్వామి ప్రతిమకు(విగ్రహానికి) పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు అనంతరం రామచంద్రపురం బాపిరాజు గూడెం గ్రామాల మధ్య ఉన్న సాయిబాబా మందిరంలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలరాయి గూడెం గట్టువారిగూడెం పరిధిలోని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. శ్రీనివాస హార్వెస్టింగ్ సరఫరా అధినేత. పేరం శ్రీనివాసరావు యాదవ్ స్వామి తో అటు పలువురు స్వాములు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అంబికా

**అనంత పురం డిసెంబర్ 18 నవభూమి** అనంతపురం పార్లమెంట్ సభ్యులు .అంబికా లక్ష్మీనారాయణ ఢిల్లీలో బుధవారం కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ని కలిసి కేంద్ర మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి వాటిని సత్వరమే పూర్తి చేయాలని కేంద్రమంత్రికి ఎంపీ విజ్ఞప్తి చేయడం జరిగింది.



### గోపన్నపాలెం శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాల

# అభివృద్ధి కమిటీని నియామకం






**దెందులూరు డిసెంబర్ 18 నవభూమి** విభజన రాష్ట్రంలో ఉన్న ఏకైక ప్రభుత్వ వ్యాయామ కళాశాల మండలంలోని గోపన్నపాలెంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల మన నియోజకవర్గంలో ఉండడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని గోపన్న పాలెం గ్రామ మాజీ సర్పంచ్. దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. గోపన్న పాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాల అభివృద్ధికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాలు లతో వ్యాయామ కళాశాల అభివృద్ధి కమిటీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నతనియల్. మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ ఆద్వర్యంలో ఈ రోజు ఈ కమిటీని ఏర్పాటు చేశారు.. ఈ కమిటీ లో శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాల అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ గా పూజారి శ్రీనివాస్ . ఉపాధ్యక్షులుగా కొండేటి హనుమంత్ (వైస్ ప్రెసిడెంట్)గా. ముప్పాళ్ల గోపాలకృష్ణ(కార్యదర్శి)గా. ఏనుగు అచ్చారావు (జాయింట్ సెక్రటరీ)గా సింహాద్రి సతీష్ (సభ్యులుగా బజారు గణేష్ ఏనుగు కేబుల్ శ్రీను నియమించటం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నతనియల్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వ్యాయామ కళాశాల అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని వారు తెలిపారు

### హెబ్బటం గ్రామంలో

# పొలం పిలుస్తోంది కార్యక్రమం



**హొళగుంద. డిసెంబర్ 18(నవభూమి)** హెబ్బటం గ్రామంలో స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద రైతుల పొలాలకు క్షేత్ర సందర్శనతో పాటు రైతుల పొలాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమమన్ని ఏడిఏ సునీత,మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ నిర్వహించారు. స్థానిక రైతులతో కలిసి పొలాలను పరిశీలించిన అనంతరం గ్రామంలోని ప్రజలతో స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతులు పంటలు వేసుకుని మొదలు పంట నూర్పులు చేసేంతవరకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోని రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల పై దృష్టి సారించాలని తద్వారా వేసిన పంటలలో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు .ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం వారంలో ప్రతి మంగళ,బుధవారాలలో ప్రతి గ్రామంలో పొలాలను సందర్శించి రైతులకు యజమాన్య పద్ధతుల గురించి వివరిస్తాము అని అన్నారు.అలాగే ప్రతి మహిళా రైతు పాడి పరిశ్రమ పై దృష్టి సారించాలని సూచించారు.అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయమే లాభసాటిగా ఉంటుందని ఏవో ఆనంద్ లోకదళ్ తెలిపారు. వేముల గ్రామం లో ఘన జీవామృతం తయారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ఘన జీవామృతం తయారీ విధానంపై రైతులకు తెలిపారు. ఘన జీవామృతం పంటలకు అందించడంవల్ల మంచి దిగుబడులు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి, విహెచ్ఎ పవన్, ఎంపీవో నరసింహులు, ఏటీఎంఎస్ సిబ్బంది మధు, రైతులు పాల్గొన్నారు.

### టిడిపి జిల్లాఉపాధ్యక్షుడిని కలిసిన

# సాగునీటిసంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్

**కౌతాళం, అక్షర న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాపురం శివ మోహన్ రెడ్డి, సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ టిప్పు సుల్తాన్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సన్మానించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బాపురం వెంకట రెడ్డి ,కౌతాళం మేజర్ సాగునీటి సంఘం అధ్యక్షులు డింగి రఘురాం, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు ,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి రహిమాన్ ,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ సాగునీటి సంఘం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## గాలాయి గూడెం గోపిగుంట సాగునీటి వినియోగదారుల కమిటీని అభినందించిన ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు డిసెంబర్ 18 నవభూమి** సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా కమిటీ మెంబర్లుగా ఎంపికైన వారు తమ పరిధిలోని రైతులకు సాగునీటి సమస్యలు లేకుండా చూస్తూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సూచించారు. దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గోపికుంట చెరువుకు సాగునీటి వినియోగదారుల సంఘం నూతన అధ్యక్షుడిగా గాలయగూడెం గ్రామానికి చెందిన పూజారి వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా. మండూరి ధనుంజయరావు ఉపాధ్యక్షులుగా కమిటీ సభ్యులుగా పూజారి రంగారావు అక్కల శివయ్య. పూజారి శ్రీనివాసరావు. జోగి మాణిక్యం ఎన్నికైన నేపథ్యంలో గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు వెన్నమనేని రాజా నాయకులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నం సాగునీటి వినియోగదారుల సంఘం కమిటీ బృందం కలిసింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు పూజారి వెంకటరత్నం నాయుడు. తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు దొరేపల్లి రమేష్. టిడిపి నాయకులు పూజారి రాజశేఖర్. మేక నాగన్న. దొరేపల్లి శ్రీనివాసరావు. దొరేపల్లి లక్ష్మణరావు (ఫీల్డ్ అసిస్టెంట్.). జోగి మాణిక్యం తదితరులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను కలిసిన వారిలో ఉన్నారు

## అనారోగ్యంతో వైసిపి నాయకుడు మృతి

### నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం డిసెంబర్ 18 నవభూమి** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికిచెందిన రంగారెడ్డి గుండె పోటు తో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , కుంటిమద్ది గ్రామంలోని వారి స్వగృహంకు చేరుకుని రంగారెడ్డి భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. నివాళులు అర్పించిన వారిలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడిని కలిసిన సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్

**కౌతాళం, అక్షర న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాపురం శివ మోహన్ రెడ్డి, సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ టిప్పు సుల్తాన్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సన్మానించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బాపురం వెంకట రెడ్డి ,కౌతాళం మేజర్ సాగునీటి సంఘం అధ్యక్షులు డింగి రఘురాం, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు ,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి రహిమాన్ ,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ సాగునీటి సంఘం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ

# పునర్నిర్మాణానికి పూజ

- గజ్జహల్లి హనుమంత రెడ్డి సొంత ఖర్చుతో ఆలయ నిర్మాణం
- పూజల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి తిమ్మారెడ్డి దంపతులు
- గణపతి పూజ, గోపూజ గో ప్రదక్షణ ,హెూమం














**హెూళగుంద. డిసెంబర్ 18(నవభూమి)** మండలంలోని గజ్జహల్లి గ్రామంలో గల పురాతన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ స్ధానంలో నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు మాజీ జడ్పిటిసి తిమ్మారెడ్డి, వారి సోదరుడు హనుమంత రెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యులఆధ్వర్యంలో పురోహితులు జేకె నర్సింగ్ ఆచార్, జెకె రాజీవ్ ఆచార్ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసివేద మంత్రోచ్చారణ లు పటిస్తూ గణపతి పూజ, గోపూజ గో ప్రదక్షణ ,హెూమం, జైశ్రీరామ్, జై ఆంజనేయ, జై రామలక్ష్మణ జయ జయ ధ్వనుల మధ్య భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఘనంగా పూజలు నిర్వహించి ఆంజనేయ ఆలయం పై కప్పు గోడను గడ్డపారతో తిమ్మారెడ్డి, సావిత్రమ్మలు గోడలను కూలగొట్టి మట్టిని ఎత్తివేశారు. భక్తులకు ఆలయ ధర్మకర్త హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో తీర్ధ ప్రసాదాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గజ్జహల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడు మరియు వంశపారంపర్య ధర్మకర్త గజ్జహల్లి హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆలయం నిర్మించి వందేళ్లు అయిందని దాని ఆలన పాలన తామే చూస్తున్నానని అన్నారు 1959లో తమ తాతగారైన గజ్జహల్లి తిమ్మారెడ్డిగారి కుమార్తె శంకరమ్మ లు మొదటిసారిగా ఆంజనేయస్వామి ఆలయ జీర్ణోదారణ పనులు చేశారని అన్నారు. స్వామివారికి ప్రతినెల నూనె డబ్బా సరఫరా చేస్తున్నామని అలాగే 2015లో చెన్నకేశవ స్వామి ఆలయం నిర్మించామని మరియు కెరే హనుమప్ప ఆలయాన్ని మూడు లక్షల రూపాయలతో ఆలయంలో సిసి వేశామని, కొత్త గేటు నిర్మించామని ఆలయం చుట్టూ ప్రహరీ గోడ కట్టించామని అన్నారు. శ్రీ పోతులింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేశామని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నూతన శిలా కట్టడాన్ని తాము సొంత ఖర్చులతో , అందరి మద్దతుతో రెండవసారి ఆలయాన్నికట్టిస్తున్నామని ఆలయ నిర్మాణానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని తమ కుటుంబం ధార్మిక కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటు సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. భూమి పూజా కార్యక్రమంలో వంశ పారంపర్య ధర్మకర్తలు గజ్జహల్లి తిమ్మారెడ్డి, గజ్జెహల్లి సావిత్రమ్మ, గజ్జహల్లి హనుమంత రెడ్డి, గజ్జెహల్లి శ్రీనివాసరెడ్డి, భక్తులుశివరామరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కృష్ణ సాగర్ రెడ్డి, రామ్ సాగర్ రెడ్డి, వరలక్ష్మి రెడ్డి, ఎం హనుమంత్ రెడ్డి, వెంకన్న గౌడ, పూజారి రామలింగ , పూజారి శినప్ప, ఆలయ పూజారులు దాసరి ముర్తయ్య, దాసరి అశోక్, దాసరి నాగ, దాసరి రామ,సోమి, కళప్ప ఆచారి, రామలింగ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రికు ధన్యవాదాలు తెలిపిన చిలకాప్రవీణ్‌కుమార్

**నెల్లూరు,డిసెంబర్ 18,(నవభూమి)::**సామాన్య ప్రజల నుంచి ఆయుష్మాన్ భారత్ పీఎంజేఏవై కార్డ్స్ ప్రైవేట్ ఆసుపత్రిలో తిరస్కరిస్తున్నారనీ ఫిర్యాదులు రావడంతో సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి,అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో బుధవారం ఫోన్ లైన్లో బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ మాట్లాడి.. ఈ విషయాన్ని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు.ఈ విషయంపై సత్య కుమార్ యాదవ్ వెంటనే స్పందించి పరిశీలించి,సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.దీనికి ప్రత్యేకంగా బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.ఒక సామాన్య కార్యకర్త కూడా డైరెక్ట్ గా మంత్రితో మాట్లాడే అవకాశం ఒక్క బీజేపీ పార్టీలోనే ఉంటుంది అని సంతోషం వ్యక్తం చేశారు.



# క్రీస్తు సువార్త సహవాస మందిరం ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు

## చల్ల చింతలపూడి గౌడ వీధిలో పాస్టర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు





**దెందులూరు డిసెంబర్ 18 నవభూమి** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి చెడు మార్గం వైపు ప్రయాణం చేయకుండా దేవుని మార్గంలో ప్రతినిత్యం ఏసుక్రీస్తు నామాన్ని బలపరుస్తూ సేవాగుణం దయ నీతి నిజాయితీలతో మనిషి యొక్క జీవితాన్ని కొనసాగించాలని ప్రముఖ దైవజనులు పాస్టర్ జాషువా అన్నారు. బుధవారం రాత్రి దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడ వీధిలో క్రీస్తు సువార్త సహవాస మందిరం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్ సరిపల్లి సుధాకర్ బాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించారు. యువ పాస్టర్లు సరిపల్లి సునీల్. సుజరాజ్ పాల్ సందర్భంగా గ్రామస్తుల కొరకు సంఘం కొరకు ప్రజలందరి ఆరోగ్యం కొరకు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలు వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో హెటీరో ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతం

**అనంత పురం డిసెంబర్ 18 నవ భూమి** అనంతపురంలోని బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో డిసెంబర్ 18,న హెటీరో ఫార్మాస్యూటికల్స్ నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మొత్తం 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 16 మంది విద్యార్థులు హెటీరో సంస్థలో ఉద్యోగ అవకాశాలను సంపాదించారు. హెటీరో ఫార్మాస్యూటికల్స్, ఫార్మసీ రంగంలో విశ్వసనీయ సంస్థగా, గ్లోబల్ మార్కెట్‌లో తన సత్తాను చాటుతున్న సంస్థ. ఈ సంస్థ యొక్క నాణ్యతా ప్రమాణాలు, పరిశోధన, అభివృద్ధి పరంగా ప్రపంచవ్యాప్తంగా పేరు పొందింది. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. పల్లె వెంకట్ కృష్ణ కిషోర్ ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ, "ఈ విజయాలు మా కాలేజ్ విద్యార్థుల ప్రతిభను, నిబద్ధతను చాటుతున్నాయి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. శ్రీధర్, మేనేజ్మెంట్ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, మరియు ప్లేస్మెంట్ ఇంచార్జ్ వేంకటేశ్ నాయక్ పాల్గొన్నారు. వారు విద్యార్థుల కష్టాన్ని, విజయాన్ని ప్రశంసిస్తూ, వారందరికీ మరింత ప్రగతికి ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతంగా పూర్తి చేయడానికి సకల సదుపాయాలు కల్పించిన బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మేనేజ్మెంట్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు. హెటీరో సంస్థతో కలిసికట్టుగా మరిన్ని అవకాశాలు కల్పించడానికి కాలేజ్ కృషి చేస్తుందని వారు హామీ ఇచ్చారు.




## స్మార్ట్ మీటర్లు బిగింపు

# నిర్ణయం విరమించుకోవాలి

- మండలంలోని కరెంట్ లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలి
- కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయాలి
- స్మార్ట్ మీటర్లు బిగింపు నిర్ణయం విరమించుకోవాలి




**కుక్కునూరు (నవభూమి)డిసెంబర్ 18:**-రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై భారాలు మోపడం బాధాకరమని సిపిఎం మండల కార్యదర్శి బియ్యన శ్రీను విమర్శలు చేశారు. పెరిగిన విద్యుత్ భారలపై సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం స్థానిక కుక్కునూరు మండల కేంద్రంలో సబ్ స్టేషన్ వద్ద సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బియ్యన శ్రీను మాట్లాడుతూ టీడీపీ జనసేన బీజేపీ అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని,నాణ్యమైన కరెంటు ఇస్తుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. జనసేన,బిజెపి,టిడిపి కూటమి ప్రభుత్వం రావాలని చెప్పి అధికారంలోకి వచ్చి ఐదు నెలలలో ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చార్జీలు పెంచడంతో బాధాకరం అన్నారు. ప్రభుత్వంలోకి వచ్చాక ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఇస్టారాజ్యంగా విద్యుత్ చార్జీలు పెంచడం ప్రభుత్వతీరుకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. ట్రూ ఆఫ్ చార్జీలు,సరే చార్జీలు,ఇందన సర్దుబాటు చార్జీలు అంటూ కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపడం సరైంది కాదన్నారు. 2000సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2వేల కోట్లు రూపాయలు విద్యుత్ భారాలు మోపితే అప్పటి ప్రభుత్వానికి వామపక్షాలు ప్రజా పోరాటాలతో బుద్ధి చెప్పాయని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 2లక్షల కోట్లు రూపాయిలు విద్యుత్ భారలు మోపుతుందన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అదానితో గత ప్రభుత్వం కుదుర్చుకున్న సెకి ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే విద్యుత్ భారలపై ప్రజలు ఇబ్బంది పడుతుంటే మూలిగే నక్కపై తాటి కాయ పడ్డట్ల స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నాణ్యమైన కరెంట్ ఇస్తానని,విద్యుత్ చార్జీలు పెంచనని ఇచ్చిన హామీని అమలు చేసేలా ప్రస్తుత ప్రభుత్వం పనిచేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు మండల కమిటీ సభ్యులు యర్నం సాయికిరణ్, పట్ల లక్ష్మయ్య, పులదాసు రమేష్, ఎస్.కె మహబూబ్ పాషా, వెంకటేశ్వర్లు, చంటి, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు

# అందించేందుకు కృషి చేయాలి

- ఆస్పత్రి అభివృద్ధికమిటీసభ్యులు,వైద్యులతో సమీక్షసమావేశం నిర్వహించిన కలెక్టర్ ఓ ఆనంద్

**నెల్లూరు,డిసెంబర్ 18,(నవభూమి):**:పేద ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు,వైద్యులు సంయుక్తంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ కోరారు. నెల్లూరు ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత నూతనంగా ఎంపికైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మడపర్తి శ్రీనివాసులు,వీర బ్రహ్మారెడ్డి,సయ్యద్ అబీదా సుల్తానా,దార్లమల్లిఖార్జున్,మొగరాల సురేష్ తదితరులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దా నాయక్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సమావేశం తర్వాత ఆరోగ్యశ్రీ విభాగంలో మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. ఇందుకు కృషి చేసిన వైద్యులు, ఇతర సిబ్బందికి తన అభినందనలన్నారు. ఇదే స్ఫూర్తితో ఇతర అన్ని విభాగాల్లో మెరుగైన ఫలితాలు సాధించి,అంతిమంగా ప్రజలకు అత్యున్నత వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా పరిపాలనాపరమైన లోపాలను సరిదిద్దుకోకపోతే ఆసుపత్రి సూపరింటెండెంట్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అనుమతులిచ్చిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల అధిపతులు పరస్పర అవగాహనతో ఆయా విభాగాల అవసరాల గురించి ప్రాధాన్యతా క్రమంలో జాబితా తయారు చేయాలన్నారు. అప్పుడే అనుమతులు ఇచ్చేందుకు కమిటీకు అవకాశం ఉంటుందన్నారు. ఫిజియోథెరపీ విభాగంలో అవసరమైన పరికరాలు,ఇతర సేవల గురించి వెంకటాచలంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ కాంపోజిట్ రీజినల్ సెంటర్(సిఆర్సి)తో సంప్రదించాలన్నారుఅదేవిధంగా ఓపి విభాగంలో రోగి ఆసుపత్రికి వచ్చినప్పటి నుండి తిరిగి ఆరోగ్యంగా వెళ్లునంత వరకు ప్రతి ప్రక్రియను ఆన్లైన్లో నమోదు చేసేందుకు "ఈ-హాస్పిటల్ " ను పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇందుకు అవసరమైన మైక్రో ప్లానింగ్ ను వెంటనే తయారుచేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయితే రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. దాని ద్వారా ఆయుష్మాన్ భారత్ అభా ఐడి రిజిస్ట్రేషన్ లను పరిశీలించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎసిఎస్ ఆర్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎస్ వివి రాజ మన్నార్,డిసిహెచ్ఎస్ డాక్టర్ రమేష్ నాథ్,జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్ విభాగాధిపతులు డాక్టర్ నరేంద్ర,డాక్టర్ మస్తాన్ భాషా,ఇతర వైద్యులు పాల్గొన్నారు.





## రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ సదస్సులు





**హొళగుంద. డిసెంబర్ 18(నవభూమి)** ప్రజలకు భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు లేకుండా రెవెన్యూ రికార్డులను పక్షాళన చేస్తామని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపడుతుందని కూటమి నాయకులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో సర్పంచ్ ఆరుభట్ల నాగమ్మ అధ్యక్షతన జరిగిన రెవెన్యూ సదస్సులో కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ”రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతోందన్నారు.. రెవెన్యూపరమైన అంశాలు, భూములు వివాదాలకు సంబంధించి కోర్టు కేసుల్లో అధికారులు త్వరితగతిన స్పందించాలన్నారు.. మ్యుటేషన్ ప్రక్రియపై పునరాలోచన చేయాలని కోరారు.గత ప్రభుత్వం చేసిన తప్పులు తాము చేయబోమని, ప్రజాభిప్రాయం మేరకు రీ సర్వే నిర్వహిస్తామన్నారు.రెవెన్యూ సదస్సులు పొలం ఉన్న ప్రతీ రైతుకూ ఎంతో ఉపయోగకరం. ఇది మంచి అవకాశం. రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి’ అని కూటమి నాయకులు అన్నారు. అనంతరం అధికారులతో కలిసి రెవెన్యూ సదస్సులో పాల్గొని అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు ఆరుభట్లగిరి మల్ల, పూజారి రామలింగ, పంప, నేరసూల్, రామలింగ, హారన్ బాషా, మహమ్మద్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ అందుబాటులో కొండారెడ్డి దంత వైద్యశాల

**నెల్లూరు,డిసెంబర్ 18,(నవ భూమి)::**నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు దగ్గర ఉన్న డాక్టర్ జి కొండారెడ్డి డెంటల్ స్టూడియో ప్రారంభించి 53 సంవత్సరాలు ద్విజయంగా పూర్తి చేసుకుని.. 54వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఉచిత కన్సల్టేషన్ తో పాటు డెంటల్ ఎక్సరే పై 50శాతం రాయితీ,అన్ని దంత చికిత్స లపై 20శాతం రాయితీ అందిస్తున్నామని.. ఈ అవకాశాన్ని నెల్లూరు జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎండిఎస్ ప్రొఫెసర్ డాక్టర్ జి దివ్య రెడ్డి కోరారు.నెల్లూరు నగరంలోని జర్నలిస్ట్ భవనంలో ఎండిఎస్ ప్రొఫెసర్ డాక్టర్ జి దివ్య రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ జి కొండారెడ్డి డెంటల్ స్టూడియోలో ఉచిత కన్సల్టేషన్, డెంటల్ ఎక్సరేపై 50శాతం రాయితీ, అన్ని దంత చికిత్సలపై 20శాతం రాయితీ సౌకర్యం అందిస్తున్నామన్నారు.ఈ అవకాశం డిసెంబర్ 31వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని.. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలందరూ చేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాల కొరకు 9959777016, 7599999234, 9581545556 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.ఈ వైద్యశాలలో ఈహెచ్ఎస్,ఈఎస్ఐ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని.. ఈహెచ్ఎస్,ఈఎస్ఐ కార్డ్ ఉన్నవారందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు





### నెల్లూరు జిల్లాలో రహదారుల

# అభివృద్ధికి సహకరించండి

- కేంద్ర రోడ్డు రవాణా,రహదారుల శాఖమంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వినతి

**నెల్లూరు,డిసెంబర్ 18,(నవభూమి)::**నెల్లూరు జిల్లాలో రహదారులకు సంబంధించి పలు అంశాలను కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తీసుకుని వెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు.కావలి నియోజకవర్గం కావలి మండలంలో 2 లక్షలకు పైగా జనాభా నివసిస్తున్నారన్నారు. సమీప మండలాల్లో మరో 3లక్షల జనాభా నివసిస్తున్నారని ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రికి వివరించారు.ప్రజలు తమ వివిధ అవసరాల నిమిత్తం కావలి పట్టణానికి వస్తుంటారని, దాంతో పాటు కావలి టౌన్ గుండా భారీ వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగాయన్నారు. దాంతో టౌన్‌లో ట్రాఫిక్ స్తంభించిపోవడంతో స్థానిక ప్రజలు, టౌన్‌కు వచ్చే సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ సమస్యకు పరిష్కారంగా ఎన్ హెచ్ -16 నుండి కావలి-దుత్తలూరు రహదారిని (ఎన్ హెచ్ 167 బిజి వద్ద) అనుసంధానిస్తూ కావలి టౌన్‌కి పశ్చిమాన ఒక బైపాస్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎంపీ వేమిరెడ్డి వినతిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.కావలి టౌన్ పశ్చిమాన బైపాస్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లాలో రాజుపాలెం నుంచి అల్లూరు మీదుగా రామాయపట్నం ఓడరేవు,జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మీదుగా ఎన్ హెచ్ వరకు ఉన్న ఆర్.బి రహదారిని ఎన్ హెచ్ వరకు సి ఆర్ ఐ ఎఫ్ కింద అప్‌గ్రేడ్ చేయాలని కేంద్రమంత్రికి ఎంపీ వేమిరెడ్డి విన్నవించారు.ఈ రహదారి ఏర్పడితే రామాయపట్నం ఓడరేవు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నుంచి ఎన్ హెచ్ -



16కి లాజిస్టిక్ ఎగుమతులు సులభతరం అవుతాయని వివరించారు.అలాగే జిల్లా తీరప్రాంత గ్రామాలలో నివసించే మత్స్యకారులకు రవాణా సౌకర్యం మెరుగుపడి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ విషయమై స్పందించిన కేంద్రమంత్రి.. రహదారి విస్తరణపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### 8మంది చిన్నారులకు బోన్‌మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్‌ను నిర్వహించి

# చిన్నారులకు మరో జన్మనిచ్చిన రెడ్ క్రాస్

- తలసేమియా బాధిత చిన్నారులకు ఏడాదికి 1500 యూనిట్ల రక్తాన్ని
- ఉచితంగా అందిస్తున్న రెడ్ క్రాస్
- నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు,డిసెంబర్ 18,(నవభూమి)::**నెల్లూరు రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయంలో తల సేమియా వ్యాధి బాధిత చిన్నారులకు బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సలు చేసేందుకు సంబంధించి హెచ్ ఎల్ ఎ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంకల్ప్ ఫౌండేషన్ మేనేజర్ అభిజిత్,వైద్యులు మోహన్,హాజరయ్యారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 13 ప్రాజెక్టులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.అందులో తల సేమియా ప్రాజెక్టు కూడా ఒకటని,ఈ ప్రాజెక్టు ద్వారా తలసేమియా బాధిత చిన్నారులకు రక్త మార్పిడి.. సేవలలో భాగంగా ఏడాదికి 1500 యూనిట్ల రక్తాన్ని,రెడ్ క్రాస్ ఉచితంగా అందిస్తుందని తెలిపారు.అయితే తల సేమియా బాధిత చిన్నారులు వారి వైకల్యాన్ని అధిగమించి,అందరూ చిన్నారుల్లా సాధారణ జీవితం గడపాలనే ఉద్దేశంతో సంకల్ప ఫౌండేషన్ సహకారంతో రెడ్ క్రాస్ ద్వారా వారికి 25 నుంచి 40లక్షల రూపాయలు ఖర్చయ్యే బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సను ఉచితంగా చేయిస్తున్నామని తెలిపారు.ఇప్పటివరకు ఎనిమిది మంది చిన్నారులకు బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంటేషన్ చికిత్సనువిజయవంతంగా నిర్వహించి,వారికి రెడ్ క్రాస్ మరో జన్మను ప్రసాదించడం జరిగిందన్నారు.మరో 15 మంది చిన్నారులకు ఈ బోన్ మ్యారో చికిత్స అందించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని చెప్పారు.తాజాగా ఇందుకు సంబందించి మరో 17 మందికి బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స అందించేందుకు సంకల్ప ఫౌండేషన్ వారి నేతృత్వంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చిన్నారులకు బోన్ మ్యారో చికిత్సలు అందించేందుకు వైద్యులు సీత,కో కన్వీనర్ పర్వీన్ ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.త్వరలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 20 పడకల తల సేమియా క్లినిక్ ని అందుబాటులోకి తీసుకొచ్చి.. మరింత ఎక్కువమందికి ఈ బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స చేయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ స్టేట్ మెనిజింగ్ కమిటీ సభ్యులు,డాకారపు రవి ప్రకాష్,రెడ్ క్రాస్ ట్రెజరర్ సురేష్ కుమార్ జైన్,మేనేజింగ్ కమిటీ సభ్యులు నేతాజీ సుబ్బారెడ్డి,దాసరి రాజేంద్రప్రసాద్,వాకాటి విజయ కుమార్ రెడ్డి, తలసేమియా కన్వీనర్ డాక్టర్ సీత, అడ్వైసర్ డాక్టర్ హరిత,కొకన్వీనర్లు పర్వీన్, యన్. బలరామయ్య నాయుడు,సెక్రెటరీ పి మస్తానయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.






# మైనార్టీ హక్కుల దినోత్సవంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి కే వాణి

### ముస్లిం మైనార్టీలకు చట్టాల మీద అవగాహన కల్పించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే వాణి





**నెల్లూరు,డిసెంబర్ 18,(నవభూమి)::**మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని కోటమిట్ట ప్రాంతంలో ఉన్న షాదీమంజిల్ దగ్గర న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె వాణి పాల్గొని.. నెల్లూరు పట్టణంలో నివసిస్తున్న ముస్లిం మైనార్టీలకు చట్టాల మీద అవగాహనా కల్పించి,అనుమానాలను తొలగించి, న్యాయ సలహాలు ఇచ్చి,న్యాయస్థానంలో ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలో వాటి మీద మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సమీ హుస్సేని,మౌలానా అబ్దుల్ అజీజ్,షేక్ ఆసిఫ్ పాషా,హైకోర్టు అడ్వకేట్ హఫీజ్,షేక్ ఫయాజ్,హాజీ మొహమ్మద్ హనీఫ్, మొహమ్మద్ షాహుల్,షేక్ సుబహాన్,తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వైసిపి నాయకుడు మృతి

### నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం డిసెంబర్ 18 నవభూమి** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికిచెందిన రంగారెడ్డి గుండె పోటు తో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , కుంటిమద్ది గ్రామంలోని వారి స్వగృహంకు చేరుకుని రంగారెడ్డి భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. నివాళులు అర్పించిన వారిలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





### గత ప్రభుత్వంలో ఏ అర్జీ తీసుకున్నా..

# చెత్త బుట్టలోకే వెళ్లేది

- మాజీమంత్రినైన నాకుకూడా అధికారులు అందుబాటులో లేరు
- ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్క అధికారి జవాబుదారీతనంతో ఉండాలి
- రెవెన్యూ సదస్సుల సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత వ్యాఖ్యలు
- కొత్త రోడ్డు వేసిన తర్వాతే గంగినేపల్లి గ్రామానికి వస్తానని హామీ





**అనంతపురం డిసెంబర్ 18 నవభూమి** గత ప్రభుత్వంలో ఏ కార్యాలయంలో అయినా సరే ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేవారుకాదని .. కనీసం బాధితులను కార్యాలయం మెట్లు కూడా ఎక్కనివ్వలేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న భూ సమస్యల మీద పలువురు రైతులు అర్జీలు సమర్పించారు. రెవెన్యూ అధికారులతో కలసి ఎమ్మెల్యే సునీత స్వయంగా అర్జీలు స్వీకరించారు. బాధితులతో మాట్లాడి వారి ఆవేదన విన్నారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలు కూడా గత ఐదేళ్లలో పరిష్కరించకుండా ప్రజల్ని ఇబ్బంది పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ప్రజలు తమ బాధలు చెప్పుకునేందుకు వస్తే కార్యాలయాల మెట్లు కూడా ఎక్కనివ్వలేదని అన్నారు. మాజీ మంత్రి నైన తాను కార్యాలయానికి వెళ్లినా అధికారులు కనిపించకుండా పోయే వారన్నారు. అందుకే చాలా ప్రాంతాల్లో సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని.. వాటికోసం ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి సమస్యలు గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అయితే దేవుడు వరమిచ్చినా..పూజారి కణికరించలేదన్న చందంగా ముఖ్యమంత్రి మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడితే.. కొందరు అధికారులు ఇంకా గత ప్రభుత్వం లాగే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ప్రజల్లో కూడా ఇదే అభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు. రెవెన్యూ సదస్సులో తీసుకున్న ప్రతి అర్జీకి ఖచ్చితమైన పరిష్కారం చూపించాలని... ఒకవేళ అది పరిష్కరించలేని సమస్య అయితే దానికి వివరణ కూడా ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. చెన్నేకొత్తపల్లి మండలంలో వచ్చే ప్రతి అర్జీ మీద మరోసారి తాను పునః సమీక్షిస్తానని తెలిపారు. మరోవైపు గత ప్రభుత్వంలో తొలగించిన రేషన్ కార్డులు, పింఛన్లు త్వరలోనే పునరుద్ధరిస్తామని చెప్పారు. ఎవరైనా మహిళ భర్తను కోల్పోతే వెంటనే వితంతు పింఛన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. గంగినేపల్లి గ్రామానికి వచ్చే రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉన్న పరిస్థితి గురించి పరిటాల సునీత ప్రస్తావించారు. ఇలాంటి రోడ్డులో గర్భిణీ మహిళలు వెళ్లాలంటే ఎంత ఇబ్బందులు పడుతున్నారో అర్థమవుతోందన్నారు. ఈసారి తాను గ్రామానికి నూతన తారు రోడ్డు వేసిన తర్వాతే వస్తానని పరిటాల సునీత స్పష్టం చేశారు. అనంతరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మల్లెల ఓబులేశు గారు గత కొన్ని రోజుల క్రితం మరణించగా గ్రామంలోని వారి నివాసనికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..

### దళిత సేన నూతన కమిటీనీ నియమించిన

# దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవి ప్రకాశ్

**దెందులూరు డిసెంబర్ 18 నవభూమి** ఏలూరు జిల్లాచింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలంలో దళిత సేన ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శిఖకొల్లు స్టాలిన్ అధ్యక్షతన జరిగిన దళిత సేనకార్యకర్తల సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జుజ్జువరపు రవి ప్రకాష్ పాల్గొని దళిత సేన చింతలపూడి నియోజకవర్గ నూతన కమిటీ చింతలపూడి నియోజకవర్గ దళిత సేన మహిళా అధ్యక్షురాలుగా మోనూరి దేవమాత నీ చింతలపూడి దళిత సేన పట్టణ అధ్యక్షులుగా కార్తీక్ నీ లింగపాలెం మండల దళిత సేన ఇన్చార్జిగా పచ్చిగొల్ల ఉదయభాను నీ లింగపాలెం మండల దళిత సేన బీసీ సెల్ అధ్యక్షులుగా కొప్పుల నాగేందర్ ని సింగగూడెం బీసీ సెల్ అధ్యక్షులుగా చురవంచు రవీంద్ర నీ సింగగుడెం ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పంతం శ్రీనివాసరావుని సింగగూడెం ఎస్సి సెల్ ఉపాధ్యక్షులుగా సికాకోల్లు మన్మధరావుని సింగగూడెం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పంతం గోపీని రవి ప్రకాష్ నియమించి నియమాక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల యొక్క ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కొరకు వారి యొక్క హక్కుల కొరకు అంబేద్కర్ జగ్జీవన్ రామ్ జ్యోతిరావు పూలే ల ఆశయ సాధన కొరకు కష్టపడి పని చేయాలని రవి ప్రకాష్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా దళిత సేన ప్రధాన కార్యదర్శి పింగుల ఈధియా మరియు దళిత సేనకార్యకర్తలుపాల్గొన్నారు.





## స్థానికీకరణ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ



**పెద్దపంజాణి నవభూమి డిసెంబర్ 19** పెద్దపంజాణి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఆర్ జి ఎస్ ఏ కార్యాచరణ ప్రణాళిక, తానికీకరణ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై రెండు రోజుల శిక్షణ బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి శారదా దేవి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో 2030 సంవత్సరములోపు మౌలిక సదుపాయాల రూపకల్పనకు 9 రకాల అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాదుల గ్రామం, ఆరోగ్యకరమైన గ్రామం, పిల్లల స్నేహ పూర్వక గ్రామం, నీటి సమృద్ధి కలిగిన గ్రామం, పరిశుభ్రమైన మరియు హరిత గ్రామం, స్వయం సమృద్ధితో మౌలిక సదుపాయాలు గల గ్రామం, సామాజిక న్యాయం మరియు సామాజికంగా భద్రత కలిగిన గ్రామం, సుపరిపాలన కలిగిన గ్రామం, మహిళా స్నేహపూర్వక గ్రామం తదితర లక్ష్యాలే ధ్యేయంగా గ్రామపంచాయతీలో అభివృద్ధి సాధనకు కృషి చేయడానికి తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద, ఏపిఎం మీరాబాయి, సిహెచ్ఓ కరుణాకర్, పలువురు సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ భూములకు పట్టాలు పట్టాలు ఇప్పించాలి.దేవాదాయ శాఖ ఈఓ సత్య నారాయణ మూర్తి



**మాడుగుల డిసెంబర్ 18 నవభూమి** మండలం లోని మాడుగుల సాగరం గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రమాదేవి పాల్గొన్నారు. ఈ సదస్సు లో ఇరు గ్రామాల నుంచి 18 దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం వాటిని పరిశీలించిన అధికారులు సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. మాడుగుల గ్రామం లోని రెవెన్యూ సదస్సు లో దేవాదాయ శాఖ ఈఓ సత్య నారాయణ మూర్తి తహసీల్దార్ కి దేవాదాయ శాఖ భూములకు పట్టాలు ఇప్పించాలని ఆయన కోరుతూ దరఖాస్తు నీ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ వెంకట రాజారాం రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టోనీ బాబు



**నెల్లూరు,డిసెంబర్ 18,(నవ భూమి)** ::నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ కార్యాలయంలో నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ గా ఎన్నికైన సన్నపురెడ్డి సురేష్ రెడ్డిని నెల్లూరు జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు టోనీ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి.. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్,రాజా,థామస్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

### విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి

# చిత్తశుద్ధితో పనిచేస్తా



### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్, రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం కలసి జ్యోతి ప్రజల్వన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి,విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో 2095 మంది దృష్టిలోపంతో,2682 మంది వినికిడి లోపంతో,10 వేల 452 మంది ఆర్థో విభాగాలలో మరియు 353 మంది మానసికంగా మొత్తం 15 వేల 582 మంది సదరం ధ్రువీకరణ పత్రాలు పొంది ఉన్నారని, వీరు రాష్ట్ర ప్రభుత్వం అందించే పెన్షన్లు పొందుతున్నారన్నారు. వీరికి వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయన్నారు. అవసరమైన వారికి పరికరాలు అందజేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన వికలాంగుల హక్కుల చట్టం జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలు, పంచాయతీలలో ప్రభుత్వ స్థలములో ఏర్పాటు చేయబడిన షాపుల కేటాయింపులో 5 శాతం రిజర్వేషన్ అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. వీరి సమస్యల పరిష్కారం కొరకు నెలలో మూడో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రీవెన్స్ కు వచ్చేందుకు జిల్లా నలుమూలల నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. గ్రీవెన్స్ కు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా స్వచ్ఛంద సంఘాల యొక్క సహకారంతో వీల్ చైర్స్ ఏర్పాటు చేసి వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని,వారికి భోజన ఏర్పాట్లు కూడా చేయాలని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులకు ఆయన సూచించారు. అలాగే జిల్లాలో వీరికి ప్రభుత్వ ఉద్యోగాలలో 100 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా ప్రత్యేక నియామక ప్రక్రియను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకమునకు 52 సంవత్సరముల వరకు వయసు సడలింపు కలదని ఆయన తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన రంగాల్లో శిక్షణ ఇవ్వడం తో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నడవలేని దివ్యాంగ విద్యార్థులకు వీల్ చైర్ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. సొంత స్థలం కలిగి ఇల్లు లేని వారికి గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. అలాగే జీవితంలో స్థిర పడేలా ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల వారి సమస్యలను తెలుపుకునేందుకుగాను ప్రతివారం మూడు రోజులు ప్రకాశం జిల్లా, విన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు మరియు వారి సిబ్బంది బాపట్లలోనే ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వీరికి ఔట్సోర్సింగ్ ద్వారా నియామకం కల్పించాలని అందుకు ఉత్తర్వులు తయారు చేయాలని ప్రకాశం జిల్లా, సహాయ సంచాలకుల వారికి జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. అధికారుల ప్రసంగాలను వినికిడి లోపం గల విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠశాల ఉపాధ్యాయురాలిచే సైగల ద్వారా అర్థమయ్యే విధంగా తెలియజేయుటకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవడం జరిగింది. జిల్లా అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా విభిన్న ప్రతిభావంతులకు ఏమైనా సమస్యలు ఉన్న యెడల వాటిని సత్వరమే పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ, అంగవైకల్యం అనేది మీ శరీరానికే గాని, మీ మనస్సుకు, ప్రతిభకు కాదని, నిర్దిష్టమైన లక్ష్యాన్ని నిర్దేసించుకొని ఆ లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలని అన్నారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రణవ్ మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతులకు వారి ప్రతిభ మేరకు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పిన చేయుటలో కృషి చేస్తున్నామని తెలిపారు. తొలుత జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి అర్చన, జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బధిరుల పాఠశాల బాపట్ల,శ్రీ చైతన్య వెల్ఫేర్ సొసైటీ బదిరుల పాఠశాల, అద్దంకి శ్రీ నాగుబడి రంగయ్య అచ్చమ్మ బధిరుల ఉన్నత పాఠశాల పర్చూరు, వివిధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు గోగిన ఆదిశేషు, కంది వెంకట్ రెడ్డి,మోహన్ రెడ్డి, ఆర్థోపెడిక్ శివాజీ,నటరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ,విద్యార్థులకు ఆయన బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు టచ్ ఫోన్లు, మూడు చక్రాల సైకిళ్లను జిల్లా కలెక్టర్ అందజేశారు.



## మహిళలకు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల చేయూత



**బాపట్ల – నవభూమి :** రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల లో అర్హులైన మహిళలకు 12 కుట్టుమిషన్లు పంపిణీ చేశామని రోటరీ కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా రోటరీ కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్, బి జి ఆర్ మైనింగ్ ఇన్ఫ్రా లిమిటెడ్ వారి సౌజన్యంతో అర్హులైన మహిళలకు 12 కుట్లు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.దీని ముఖ్య ఉద్దేశం మహిళలు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడి కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక చేయూతనివ్వాలి, ఇంకొకరు మీద ఆధారపడకుండా తమ వంతు కుటుంబానికి ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్తారనే ఉద్దేశంతో వారు మహిళలకు కుట్టు మిషన్లు అందజేయటం జరిగింది అని శ్రీనివాసరావు అన్నారు.రోటరీ సభ్యురాలు డాక్టర్ జాగర్లమూడి లక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఈ కుట్టు మిషన్లను మీ కుటుంబ ఆర్థిక స్తోమత కి ఉపయోగపడే విధంగా వాడుకోవాలని మీరు మరింత అభివృద్ధి చెందాలని, రోటరీ సంస్థను ఎప్పుడు గుర్తుపెట్టుకోవాలని ఆమె అన్నారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, బి జి ఆర్ మైనింగ్ ఇన్ఫో లిమిటెడ్ వారికి మా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల తరుపున,కుట్టు మిషన్లు మహిళ లబ్ధిదారుల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూన్నమన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు ఉపేంద్ర గుప్త, కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు,రోటరీ సీనియర్ సభ్యులు ఇ. హరిబాబు,జె.వి కృష్ణారావు,డాక్టర్ వీర రాఘవయ్య,డాక్టర్ జాగర్లమూడి లక్ష్మి తదితర రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## సిఐ నాగేంద్ర ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

### ఇటీవల మాతృవియోగం చెందిన సిఐకి పరిటాల సునీత ఓదార్పు

**అనంతపురం డిసెంబర్ 18 నవభూమి** ధర్మవరం పట్టణ సీఐ నాగేంద్ర ప్రసాద్ కుటుంబాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. ఇటీవల సిఐ మాతృమూర్తి మరణించిన నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు ధర్మవరం వెళ్లారు. పట్టణంలోని సీఐ నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. జరిగిన సంఘటన చాలా బాధాకరమని.. ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.





### నిబంధనలు ఉల్లంఘించిన భవనాలకు

# నోటీసులు జారీ చేయండి

- ◆ డివిజన్లవారీగా రెవెన్యూ వసూళ్లనువేగవంతం చేయండి
- ◆ అధికారులను ఆదేశించిన కమిషనర్ సూర్య తేజ

**నెల్లూరు,డిసెంబర్ 18,(నవభూమి):**:నెల్లూరు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను,తాగు నీటి కుళాయి పన్నుల వసూళ్లను డివిజన్ల వారీగా వేగవంత చేయాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు.పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మూడవ డివిజన్ వెంగళ్ రెడ్డి నగర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా పన్నుల వసూళ్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.డివిజన్ పరిధిలోని అన్ని ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులను జారీ చేయాలని సూచించారు.మొండి బకాయి దారులను, అనధికార కుళాయి కనెక్షన్లు కలిగిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికార భవన నిర్మాణాలు,అనుమతులు లేకుండా ఎలాంటి కట్టడాలు జరగకుండా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని,నిబంధనలు ఉల్లంఘించిన భవనాలకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు.స్థానికంగా ఉన్న డ్రైన్ కాలువల నిర్మాణం,రోడ్ల మరమ్మత్తు పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. స్థానికంగా ఉన్న వీధి కుక్కలను గుర్తించి వాటికి వాక్సినేషన్ శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి జనావాసాల్లోకి విడిచిపెట్టాలని, పశువులు రోడ్లపై సంచరించకుండా చర్యలు తీసుకోవాలని,పందులు జనావాసాలలో తిరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ, ఇంజనీరింగ్ విభాగం అధికారులు,పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు,రెవెన్యూ విభాగం అధికారులు,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.





## రైతులు పరిష్కారానికి కట్టుబడి ఉన్న నూతన డిసి చైర్మన్ చిట్టిబాబు హామీ

**ఉప్పలగుప్తం(నవభూమి)** ఉప్పలగుప్తం గ్రామంలో ఉన్న పలు పంట కాలువలు, మురుకు డ్రైనేజి లను  ఇటీవల నీటి సంఘ%శీ% నూతన అధ్యక్షులు డీసీ చైర్మన్ దంగేడి చిట్టిబాబు వైస్ చైర్మన్ గుత్తుల శ్రీనివాస్ రైతులతో కలిసి పరిశీలించి సత్వారమే పూడిక తీత, పనులు చేపట్టి, వరి పంటలకు , ఆక్వా చెరువులకు సకాలంలో నీరు అందే విధంగా చేస్తాను తెలియజేసారు కాలువలపై సమస్యలు వివరిస్తున్న జనసేన ఉమ్మడి సంయుక్త కార్యదర్శి చిక్క%శీ%భీముడు ఆధ్వర్యంలో సమస్యను పరిష్కరించాలని వివరించడం జరిగింది  నాయకులు ఈ కార్యక్రమం లో  ఉప్పలగుప్తం నీటి సంఘం ప్రెసిడెంట్లు మోటూరి రవిశంకర్, గొల్లవెల్లి ప్రెసిడెంట్ సత్యనారాయణ తోపాటు మరో నీటి సంఘం ప్రెసిడెంట్లు అదేవిధంగా రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ లంకే భీమరాజు, సర్పంచ్ నల్ల వెంకటేశ్వరరావు, మండల కమిటీ అధ్యక్షులు అరిగెల నానాజీ, చిక్కం ఉమేష్ జనసేన గ్రామ కమిటీ , చిక్కం వెంకట కృష్ణ , నాగులపల్లి పాపయ్య రాజు, నాగులపల్లి ఆపీసు ,కోడి శివ,  తదితరులు పాల్గొన్నారు



## పేదలకు అన్నదానం దుప్పట్ల పంపిణీ చేసిన చెల్లి అశోక్ కుమార్

**బాపట్ల – నవభూమి :** పట్టణంలోని విజయలక్ష్మిపురంలో చెల్లి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో ముఖ్య అతిథిలుగా బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ సిద్ధార్థ,మాజీ మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్ రావు,మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావులు క్రిస్మస్ సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త మానవాళిని కాపాడటానికి పాపులను వారి యొక్క పాపాలనుండి విముక్తి కలిగించటానికి తన రక్తాన్ని సైతం చిందించిన గొప్ప మహానుభావుడు యేసు క్రీస్తు అని కొనియాడారు.యేసు ప్రభువు సూచించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు.ఆహ్లాదకరంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రతి సంవత్సరం జరిపిస్తూ, బాపట్ల ప్రజలకు శాంతి సందేశాన్ని అందిస్తూ తద్వారా సమాజసేవలో తన వంతు పాత్రను దిగ్విజయంగా పోషిస్తున్న బ్రదర్ చెల్లి అశోక్ కుమార్ కు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.నిరుపేద మహిళలకు చెల్లి అశోక్ కుమార్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న టిడిపి నాయకులు



**నెల్లూరు,డిసెంబరు 18,(నవభూమి)::** కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరు గిరినాయుడు ఆధ్వర్యంలో చేజర్ల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి 24 ఎల్ కాలువ అధ్యక్షులు ఉడతా హజరతయ్య,అలాగే కొట్టాలు గ్రామానికి చెందిన గుత్తా శ్రీధర్ నాయుడు, ఓబులాయపల్లి గ్రామానికి చెందిన నలుబోతు శివకృష్ణలు కలిసి నెల్లూరు సంతపేటలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాలు తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు ప్రణాళికలు నచ్చి శాశ్వత సభ్యత్వం తీసుకున్నామని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ గ్రామంలోని మండలంలోని ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు.

## అన్నం సతీష్ భక్తులకు అన్న సంతర్పణ

**- మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్**



**బాపట్ల - నవభూమి :** అయ్యప్ప స్వామి ఆశీస్సులతోనే అనేక సంవత్సరాలుగా మాలదారులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. గంగా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 41 రోజుల సద్ది కార్యక్రమం బుధవారంతో ముగియడంతో పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనడం సతీష్ ప్రభాకర్ పూర్ణ హుతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వామి పీఠం వద్ద స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. చివరి రోజు మాలదారులకు చద్ది వడ్డించారు. ఈ సందర్భంగా గురుస్వామి సుబ్బారావు మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా అన్నం సతీష్ ప్రభాకర్ సొంత నిధులతో సోమేశ్వర స్వామి దేవస్థానంలో మాల ధరించిన స్వాములకు చద్ది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని,రానున్న అనేక సంవత్సరాలకు కూడా ఆయనే చద్ది దాతగా నిలవనున్నారన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అన్నం సతీష్ ప్రభాకర్ పై ఎల్లవేళలా ఉండాలని,మరెందరికో ఆయన సేవలు అందించాలని ఆ అయ్యప్ప స్వామిని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్వాములు పాల్గొని చది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

**ఆత్మకూరు,డిసెంబర్ 18,(నవభూమి)::** గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర వైఎస్సార్సీపీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టి సారించారని, ఇందుకోసం పార్టీలో చురుగ్గా పనిచేసే వారితో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ నిర్మాణాత్మకంగా బలంగా ఉండేలా దృష్టి సారిద్దామని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.

### బాపట్ల జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు అధికారులంతా

# ప్రత్యేక చొరవ తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి





**బాపట్ల - నవభూమి:** బాపట్ల జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు అధికారులంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని జిల్లాల కంటే బాపట్లను ప్రధమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లతో ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశం అంశాలపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. 12 శాఖల పనితీరుపై ఆయన సుధీర్ఘంగా సమీక్షించారు. స్వర్ణ ఆంధ్ర-2047 లక్ష్యం దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని కలెక్టర్ తెలిపారు. అధికారులంతా ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన మార్గనిర్దేశం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. బాపట్ల జిల్లాలో ఉత్పత్తులు పెంచడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్ధంగా సద్వినియోగం చేసుకునేలా అధికారులు పనిచేయాలన్నారు. ఇందుకోసం సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. బాపట్ల జిల్లా అభివృద్ధికి మూలాలను గుర్తించండి, వనరులను బలోపేతం చేయాలని సూచించారు. ప్రణాళికతో ప్రగతి బాటలో పయనించడానికి కృషి చేయాలన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన బాపట్లలో రైతు ఉత్పత్తులను మరింత పెంచాలన్నారు. ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రస్తుతం 34 వేల ఎకరాలలో 31 వేల 201 మంది రైతులు ప్రకృతి వ్యవసాయంతో పంటల సాగు చేస్తున్నారన్నారు. రైతులను మరింత చైతన్య పరుస్తూ పురుగుమందులు, రసాయనాల వాడకాన్ని తగ్గించడానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రోన్ల వినియోగం, ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించి శిక్షణలు ఇవ్వాలన్నారు. అర్హులైన ప్రతి రైతుకి సి సి ఆర్ సి కార్డులు అందించి, రుణ సదుపాయం కల్పించాలన్నారు. ధాన్యం సాగు సమయంలో పొలం గట్లపై ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలన్నారు. ఉద్యానవన పంటల ఉత్పత్తి పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. సూక్ష్మ, బిందు సేద్యం పెరగాలన్నారు. ఆయిల్ ఫామ్ పంటల విస్తీర్ణం పెరగాలన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో పంటలకు ప్రోత్సాహం అందించాలన్నారు. పంటల భీమా వర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ఈనెల 18, 19 తేదీలలో ధాన్యం పంటను కోయరాదని కలెక్టర్ తెలిపారు. ధాన్యం పంటలు తడిచి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, రైతులకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. పశు సంపద పెరగడానికి అధికారులు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గోకులాలు, గేదెల షెడ్లను లక్ష్యం మేరకు నిర్మించాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలో 5.91 లక్షల మెట్రిక్ టన్నుల పాలు ఉత్పత్తి అవుతుండగా మరింత పెరిగేలా చూడాలన్నారు. గేదెలకు లక్ష్యం మేరకు డోసులు పంపిణీ చేయాలన్నారు. సముద్రంలోకి వెళ్లే ప్రతి మెకనైజ్డ్ బోట్, నాన్ మెకనైజ్డ్ బోట్ లను గుర్తించడానికి ఫాన్స్ ట్రాన్స్ పాండర్ యంత్రాలు బిగించాలన్నారు. కార్బన్ ఉద్గారాలు తగ్గించడానికి ఇ-క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. గృహాల సర్వేలో కుటుంబాలన్నింటిని జియోట్యాగింగ్ చేయాలన్నారు. ఆరేళ్లలోపు చిన్నారుల అందరికీ ఆధార్ కార్డులు విధిగా నమోదు చేయాలన్నారు. తీర ప్రాంతాలలోని ప్రభుత్వ భూములన్నింటిలో విస్తృతంగా మొక్కలు నాటించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ, డ్వామాశాఖల అధికారులు సమన్వయంతో ఉపాధి హామీ పథకం ద్వారా తీర ప్రాంతంలో మొక్కలు నాటాలన్నారు. పంట కాల్వల మరమ్మతు పనులు గడువులోగా జల వనరుల శాఖ అధికారులు చేపట్టాలన్నారు. వరదల సమయంలో మంజూరు చేసిన అత్యవసర పనులకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. పల్లె పండుగ పనులు సంక్రాంతిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పేదలకు భృతికల్పించేలా ఉపాధి హామీ పనులు విరివిగా చేపట్టాలన్నారు. అమృత్-2 పథకం కింద పట్టణాలలోని ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ లు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. చెత్త తొలగించే కార్యక్రమం పక్కాగా జరగాలన్నారు. చెత్త నుండి సంపద సృష్టించే కార్యక్రమం నిర్విరామంగా కొనసాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాలలో రహదారులకు ఇరువైపులా చెత్త కనిపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పారిశుధ్య కార్యక్రమాలపై నిర్లిప్తత ప్రదర్శిస్తే శిక్షించడానికి వెనుకాడేది లేదన్నారు. డయేరియా వంటి కేసులు నమోదైతే అధికారులే బాధ్యులవుతారని స్పష్టం చేశారు. మరుగునీటి కాల్వల వ్యవస్థ సక్రమంగా నిర్వర్తించాలన్నారు. వీధిలైట్లు మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణలో బాపట్ల జిల్లాలో సంతృప్తి స్థాయిని పెంచాలని తెలిపారు. ముఖ్యంగా సమయపాలన పాటించేలా అధికారుల పర్యవేక్షణ పెరగాలన్నారు. కుక్కలకు వ్యాక్సినేషన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మటన్ దుకాణాల యజమానులతో మునిసిపల్ కమిషనర్ భేటీ

**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలో గల మటన్ దుకాణాల యజమానులతో పురపాలక సంఘ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి సమావేశం నిర్వహించారు. మటన్ అమ్మకాలు నిర్వహించే యజమానులు జంతువధశాలో మాత్రమే వధించాలని తెలిపారు. విక్రయదారులకు ప్యాకింగ్ చేసి ఇచ్చేటప్పుడు ప్లాస్టిక్ కవర్లలో కాకుండా ఆకులలో ప్యాకింగ్ చేసి ఇవ్వాలన్నారు. విక్రయదారులు ఇంటి వద్ద నుంచి స్టీల్ బాక్స్‌లు తీసుకుని వచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. దుకాణాల వద్ద ప్లాస్టిక్ నిషేధించబడినదని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సి. హెచ్ కరుణా,డి.శ్రీనివాసరావు మటన్ దుకాణ యజమానులు పాల్గొన్నారు.

